


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

## ప్రత్యక్ష ప్రభుత్వ వైఫల్యమే...

# ప్రాణాలు తీసింది...!

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

కుంభమేళాలో తొక్కిసలాట జరిగి ప్రాణాలు పోయిన ఘటన ఇంకా మరువలేదు... మళ్లీ అదే కుంభమేళా కోసం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట జరిగి 20మందికి పైగా ప్రాణాలుపోవడం దుర్భర సంఘటనే అని చెప్పవచ్చు. ప్రయాగ్ రాజ్ ఎక్స్ప్రెస్ కోసం వేచిచూస్తున్న భక్తులకు అదే టైంలో వేరే ప్లాట్ ఫామ్ పైకి వచ్చిన మరో ప్రయాగ్ రాజ్ స్పెషల్ ట్రెయిన్ అనౌన్స్ మెంట్ గందరగోళానికి గురిచేసింది. దీంతో ప్రయాణికులంతా అక్కడికి పరుగులు తీయడంతో తొక్కిసలాట కు కారణమైందనేది వాస్తవం. నిజ నిర్ధారణలో కూడా తేలింది.

వివరాలు 2లో..





# ఫ్యూచర్ సిటీకి సాయం చేయండి

- ఫేజ్-2 కింద రూ.24,269కోట్ల అంచనా వ్యయం
- 76.4కి.మీ పొడవైన 5కారిడార్లను ప్రతిపాదన
- ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం 90శాతం భూ సేకరణ పూర్తి
- ప్రాజెక్టుకు రూ.20వేల కోట్లు ఆర్థిక సాయం కోరారు.
- తెలంగాణకు అదనంగా 29ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలి
- మోడీని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర విజేత,న్యూ ఢిల్లీ

హైదరాబాద్‌కు తలమానికంగా రూపు దిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి తగిన ఆర్థిక సాయం అందించాలని ప్రధాని మోడీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.. హస్తిన పర్యటనలో ఉన్న రేవంత్ నేడు మంత్రి శ్రీధర బాబుతో కలసి మోడీతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద వివరాలను తెలియజేశారు. అలాగే అక్కడ జరుగుతున్న సహాయ కార్యక్రమాలను గురించి ప్రధానికి చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం

-మిగతా 2లో




# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద ఉద్రిక్తత

- ఆరు రోజులైనా సొరంగం నుండి తీయలేదు.
- గల్లంతయిన 8 మంది కార్మికులను సురక్షితంగా తీసుకురావాలి.
- విహారయాత్రలకు వస్తున్నట్లు మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతున్నారు.
- సాంకేతిక నిపుణుల అభిప్రాయం పోకపోవడం వల్లే టన్నెల్ ప్రమాదం.
- బీఆర్ఎస్ బృందాన్ని లోపలికి అనుమతించని పోలీసులు.
- గేటు వద్ద బీ ఆర్ఎస్ నాయకుల బైఠాయింపు.

వివరాలు 2లో..

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- ఉద్యోగ కల్పనలో తెలంగాణ నెంబర్ వన్
- హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభం
- తెలంగాణను వన్ ట్రిలియన్
- డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తా
- మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్:

ప్రపంచ దేశాలతోనే పోటీ పడుతున్న తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచామని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ఆయన నేడు లాంచనంగా ప్రారంభించారు.

-మిగతా 2లో





# గోల్డ్ కార్డ్ వీసా..

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అక్షర విజేత,వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పౌరసత్వ విధానాన్ని తెరపైకి తేనున్నారు. ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన 'గోల్డ్ కార్డ్' వీసాలను తేనున్నట్లు వెల్లడించారు. ఈ గోల్డ్ కార్డ్ వీసాల ద్వారా ఐదు మిలియన్ల పెట్టుబడి పెట్టే.. విదేశీ పెట్టుబడిదారులు అమెరికా పౌరసత్వాన్ని పొందేందుకు ట్రంప్ ప్రభుత్వం మార్గం

-మిగతా 2లో



# అస్సాంలో భూ ప్రకంపనలు..5.0 తీవ్రత

అక్షర విజేత, హైదరాబాద్:

దేశంలోని ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో భూకంప ప్రకంపనల కారణంగా భూమి కంపించింది. అర్థరాత్రి 2:25 గంటలకు బలమైన భూకంపం సంభవించింది. భూకంపం సంభవించినప్పుడు చాలా మంది గాఢ నిద్రలో ఉన్నారు. ఈ భూకంపం బలమైన ప్రకంపనలు అస్సాంలోని మోరిగావ్‌లో సంభవించాయి.

-మిగతా 2లో

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద ఉద్రిక్తత





**అక్షర విజేత, హైదరాబాద్:**

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో గల్లంతయిన ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకు రావడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. హరీష్ రావు నేతృత్వంలో మాజీ మంత్రులు గుంతకల్లు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లతోపాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన బృందం గురువారం దోమల పెంట వద్ద ఉన్న ఎస్ ఎల్బీసీ టన్నెల్ ను సందర్శించింది. ప్రధాన గేటు వద్ద బీ ఆర్ఎస్ బృందాన్ని లోపలికి పంపించేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో బీ ఆర్ఎస్ నాయకులు గేటు ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. చివరకు పోలీసులు కొంతమంది ని టన్నెల్ లోపలికి వెళ్లేందుకు ఇచ్చారు. లోపలికి వెళ్ళిన బీ ఆర్ఎస్ బృందం రెస్క్యూ సిబ్బందితో మాట్లాడి ఘటన వివరాలతో పాటు కార్మికులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఘటన జరిగి ఆరు రోజులైనా టన్నెల్ నుండి తట్టెడు మట్టిని కూడా తీయలేకపో యారని ఆరోపించారు. మంత్రులు రెస్క్యూ సిబ్బందితో సమన్వయం లేక వేగంగా పనులను చేయించలేకపోతున్నారని విమర్శించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించే విషయంలో సీఎంకు, మంత్రులకు చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. ముఖ్యమంత్రికి సొరంగం వద్దకు వచ్చేందుకు తీరిక లేదని ఆయనకు ఎన్నికల ప్రచారమే ముఖ్యమైందని విమర్శించారు. మంత్రులు విహారయాత్రకు వచ్చినట్లు హెలికాప్టర్ లో వచ్చి పోతున్నారని ఎద్దేవా చేశారు. జియాలజీ సర్వే ఆఫ్ ఇండియా వంటి సంస్థల నుండి సొరంగం పనులు చేయవచ్చా లేదా అన్న విషయాలను తెలుసుకోకుండానే సొరంగం పనులను చేపట్టడం వల్ల ఇంతటి ఘోరం జరిగిపోయిందని అన్నారు. 9 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎస్ ఎల్ బి సి సొరంగం కోసం రూ. 3300 కోట్లు ఖర్చు చేస్తే 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము రూ. 3 900 కోట్లను ఖర్చు చేశామని చెప్పారు. నీటి ఊట వల్లే ప్రమాదం జరిగిందని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నిమిషానికి పదివేల లీటర్ల నీటి ఊట వచ్చినా సమర్థవంతంగా సొరంగం పనులను నిర్వహించామని అన్నారు. మరమ్మతులకు గురైన సొరంగంలోని కన్వేయర్ బెల్టును సరిచేసి సొరంగం లోపలి వ్యర్థాలను బయటకు పంపించాలని డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి నదీ జలాలలో న్యాయమైన వాటాను దక్కించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు, పులిచింతల ప్రాజెక్టులకు అధిక నీటిని ఆంధ్ర పాలకులు తరలించుకుని పోతున్నా రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష ప్రభుత్వ వైఫల్యమే...ప్రాణాలు తీసింది...!

అయితే ఇక్కడ తప్పు ఎవరిది? సమన్వయ లోపం ఎవరిది ఎప్పటిలాగే తప్పు ఏమీ లేదని తప్పించుకునేందుకు రైల్వే సాకులు కోసం దేవులాడుతోంది. రద్దీ ఎక్కువగా ఉంటే ఏదైనా ప్రమాదం జరిగే ఛాన్స్ ఉందని ఊహించకపోవడం రైల్వే యంత్రాంగం తప్పుకాకుండా పోతుందా?... స్టేషన్లోనే ఉండే రైల్వే పోలీసులు ఆ సమయంలో ఏం చేసింద్రు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదే ఓ విఐపి సంబంధించిన వాళ్ళు ఎవరైనా ప్లాట్ ఫం దగ్గర ఉంటే ఇలాగే వ్యవహరిస్తారా...? కొంచెం జాగ్రత్తగా తీసుకుంటారు కదా? అన్న ప్రశ్నలు రైల్వే యంత్రాంగంపై విమర్శనాస్త్రాలుగా వస్తున్నాయి. రైల్వే అధికారులు మాత్రం మేం ప్రయత్నం చేసినాం కానీ అదుపు కాలేదని సింపుల్గా సమాధానం ఇస్తుంద్రు...

గుమిగూడిన చోట పద్ధతి, క్రమశిక్షణ అనేది మన ఇండియా లాంటి దేశాల్లో కనిపించవు. సినిమా థియేటరైనా, టెంపుల్ కైనా ముందుగా వెళ్లి.. కాస్త చోటు సంపాదించాలన్న ఆతృత ఉంటుంది. ఇది ఇలాంటి తొక్కిసలాటలకు కారణమవుతోంది. ప్రాణాలు పోయేందుకు దోహదపడుతుంది. ఇలాంటి తొక్కిసలాటలు ప్రపంచంలోనే ఎక్కువ జనాభా కలిగిన ఇండియాలోనే జరుగుతాయని ఎన్నో నివేదికలో స్పష్టం అయింది. 80 తీర్థయాత్రలు, ఆధ్యాత్మిక, మతపరమైన సభలోనే ఇలాంటి ఘటనలో జరుగుతున్నట్లు వెల్లడించాయి. అయితే జనాన్ని కట్టడి చేసేందుకు పాలనాపరంగా ఎట్లాంటి చర్యలు తీసుకుందనేది ముఖ్యం.

మతపరమైన వేడుకలు, సభలు, జాతరలు, పుష్కరాలు, కుంభమేళాలు అంటే జనం మరీ వస్తారు ఇలాంటి సందర్భాల్లో తోకసులాట చిన్న విషయం అయిపోయింది. పెద్ద సంఖ్యలో జరిగే కార్యక్రమాల్లో విపత్కర ఘటనలు జరగకుండా ముందుగా అంచనా వేసి భద్రతా చర్యలు తీసుకోవడం పాలనాయంత్రాంగంపై ఆధారపడి ఉంటాయి. కానీ ఇక్కడ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన దుర్ఘటనలో అధికారయంత్రాంగం ఘోరంగా విఫలమైంది. కుంభమేళా మొదలైనప్పటి నుంచీ పలు రైల్వే స్టేషన్లు కిటకిటలాడుటూనే ఉన్నాయి. గత వారం రోజులుగా ఢిల్లీ, పాట్నా, ప్రయాగ్రాజ్ తదితర రైల్వే స్టేషన్లలో జనం ఇసుకవేస్తే రాలనట్లుగా ఉంటున్నారు. మరోపక్క కుంభమేళాలో ప్రయోగరాజులో పుణ్యస్నానాలు చేసినవాళ్ల సంఖ్య కొన్ని కోట్లలో ఉందని ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఇస్తూనే ఉంటున్నారు దీన్ని బట్టి పబ్లిక్ కోట్లలో వస్తుంద్రు అన్నది ముందుగానే తెలిసిన విషయం.ఇంత జరిగినా రద్దీ కట్టడికి తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. మరోపక్క విఐపి లను పెద్ద సంఖ్యలో అనుమతించి, సాధారణ ప్రజలను పుణ్యస్నానాలు చేయకుండా నియంత్రించడం తొక్కి సలాట ప్రధాన కారణాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు... రైళ్ల రాకపోకలపై నెలకొన్న గందరగోళం, స్పష్టత లేకపోవడం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ లో 18 మంది ప్రాణాలు బలైపోయినాయి.

ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడవలసిన యంత్రాంగం చేతులు దులుపుకొని ఉండటం నిర్లక్ష్యానికే నిర్లక్ష్యం. ఘటన జరిగినాక హడావిడి చేయడం ప్రభుత్వాలకు కామన్ గా మారింది. ప్రమాదం జరిగిపోతుంది.... ప్రభుత్వాలు దర్యాప్తునకు ఆదేశించడం, ప్రమాద కారణాలు తెలుసుకొని, ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వడం ఇదే జరుగుతుంది తప్పితే ప్రాణాలు పోకుండా ముందస్తు చర్యలు చేపట్టి కట్టడి చేసే నివేదికలు గాని, చర్యలు గాని కనుమరుగవుతున్నాయి....


చనిపోయినాక ప్రాణం విలువని తక్కువ చేసి ఈలోగా మృతుల కుటుంబాలకు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి, పాలకులు, అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. జరిగిన ప్రతి సంఘటనలో ఇదే రిపీట్ అవుతుంది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలో సామాన్య ప్రజల ప్రాణాలు మాత్రమే బలవడం బాధాకరం. విఐపి ప్రాణాలకు ఇచ్చిన విలువ.. సామాన్య ప్రజల ప్రాణాలకు లేకపోవడం దురదృష్టకరం.

గిట్లాంటి సంఘటనలో సమగ్రమైన దర్యాప్తు పేరుతో కాలయాపన చేసి సమస్యను కనుమరుగు చేసేలా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదు. నిజాలను నిగ్గు తీసి బాధ్యులను గుర్తించి ఏ అధికారైనా.... ఏ విభాగమైనా కఠిన శిక్షలు పడేలా విధానం సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించేలా చేస్తే, తదుపరి విధానంపై గౌరవాన్ని పెంచుకుంటారు అలాగే మరోసారి ఇలాంటి దుర్ఘటనలు రిపీట్ కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగానూ ఉంటుంది.

# తెలంగాణకు సీఎం రేవంతా..? నేనా..?

## కౌంటర్ ఇచ్చిన కిషన్ రెడ్డి

**అక్షర విజేత,న్యూఢిల్లీ**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక నేనా? అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ ను నిలదీశారు.. తెలంగాణలో ప్రాజెక్ట్ లను అడ్డుకుంటున్నారని, కేంద్రం నుంచి ఎటువంటి సాయం అందకుండా చేస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ధీటుగా స్పందించారు.. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి హామీలు ఇచ్చారా? అంటూ కాంగ్రెస్ ను ప్రశ్నించారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకొస్తున్నానని చెప్పారు.

తాను ఒక్క ప్రాజెక్టు అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని సవాల్ చేశారు.. చేతకాని, దమ్ములేని సీఎం ఇతరులపై నెపం మోపి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని, కాని దానిని విస్తరిస్తామంటూ పెద్ద పెద్ద మాటలు రేవంత్ చెబుతున్నారని అన్నారు.. ఈ మెట్రో విస్తరణ కోసం మొన్న ప్రతిపాదనలు పంపారని వివరించారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని అన్నారు. రేవంత్ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తాను భయపడేది లేదని తేల్చి చెప్పారు కిషన్ రెడ్డి.

# ఈగ సంజీవరెడ్డిని సన్మానించిన వీరబ్రమ్మేంద్ర ఆలయ కమిటీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

మోపాల్ మండలం బోర్గం గ్రామ విరబ్రమ్మేంద్ర స్వామి ఆలయంలో గురువారం మహా శివరాత్రిని పురస్కరించుకొని కమిటీ ఆధ్వర్యంలో అన్నదానము చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మాజీ నూడా చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కమ్మరి విజయ్, కమలాపుర్ గంగాధర్, కాంచరీ అంజయ్య, గోపి, శాస్త్రి, శివ శంకర్, శ్రీధర్, రాజేశ్వర్, సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీకి సాయం చేయండి

అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి గారిని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రికి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని, రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు.తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు.తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20వేల కోట్లు ఆర్థిక సహాయం అందచాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు 222.7ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు. ఇక రేవంత్ వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) కార్యదర్శి శేషాద్రి, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) జితేందర్ లు ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిరోజూ తాము బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఓయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని తెలిపారు.మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయని సీఎం వెల్లడించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని, తాను ముందు చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారని తెలిపారు.తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యాను ఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్‌కు హబ్‌గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెసిఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుంది." అని సీఎం వ్యాఖ్యానించారు.

# అస్సాంలో భూ ప్రకంపనలు..5.0 తీవ్రత

గౌహతి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో భూమి కంపించింది.తెల్లవారుజామున 2:25 గంటలకు 16 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (%చీజూ%) తెలిపింది.రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.0గా నమోదు అయ్యింది. గురువారం తెల్లవారుజామున భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులుపెట్టారు.

# గోల్డ్ కార్డ్ వీసా..

సుగమం చేసింది. ఈ గోల్డ్ కార్డ్ వీసాలు విపరీతంగా అమ్ముడుపోతాయని కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్, చైనా, జపాన్ ఇలా ఏ దేశాల నుంచైనా.. వివిధ ప్రదేశాల నుంచైనా.. ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్, వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్, యేల్ విశ్వవిద్యాలయాల్లో చదువుకునేందుకు విద్యార్థులు వస్తారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తారు. వారికి ఇక్కడ జాబ్ ఆఫర్స్ కూడా వస్తాయి. కానీ పౌరసత్వం లేని కారణంగా వారి జాబ్ ఆఫర్లు రద్దు అవుతాయి. జాబ్ ఆఫర్ వచ్చిన వ్యక్తి అమెరికాలో ఉంటారో లేదో తెలియదు. అందుకే ఇలాంటి సమస్యను పరిష్కరించడానికే మేము గోల్డ్ కార్డ్ వ్యవస్థను తీసుకొచ్చాము. ఒక కంపెనీ గోల్డ్ కార్డ్‌ను కొనుగోలు చేస్తే.. ఆ కంపెనీలో ఉద్యోగం తెచ్చుకున్న ఏ దేశానికి చెందిన పౌరుడైనా సరే.. అమెరికాలో ఉండవచ్చు. ఈ గోల్డ్ కార్డు ద్వారా ఏ కంపెనీ అయినా.. ఏ దేశానికి చెందిన వ్యక్తులనైనా ఉద్యోగాల్లో నియమించుకోవచ్చు. వివిధ కంపెనీలు ఈ గోల్డ్ కార్డులను కొనుగోలు చేసి.. అమెరికా ఇమ్మిగ్రేషన్ పాలసీలో భాగస్వామ్యమవుతాయి. ఇప్పటివరకు ఇమ్మిగ్రేషన్ విధానం సరిగ్గా లేదు. విదేశీ కంపెనీలు డబ్బులు సరిగ్గా చెల్లించడం లేదు. ఈ గోల్డ్ కార్డ్ వీసాల ద్వారా అమెరికాకు కంపెనీలు చెల్లించే డబ్బును సక్రమంగా చెల్లిస్తాయి. దీంతో మేము కూడా జాతీయ రుణాల్ని త్వరగా తీరుస్తాము' అని ఆయన అన్నారు. అమెరికాయేతరులు దేశంలో ఉంటే.. ఎటువంటి సుంకాలు ఉండవు. ఇదే వారికి గొప్ప పెట్టుబడి అవుతుంది అని ట్రంప్ అన్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి




**అక్షరవిజేత,పాపన్నపేట**

కరీంనగర్,మెదక్,నిజామాబాద్,

ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం పాపన్నపేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**అక్షరవిజేత,పాపన్నపేట**

కరీంనగర్,మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం పాపన్నపేట జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సందర్శించి,పోలింగ్ సరళిని పరిశీలించారు.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న మాజీ ఎఫ్ డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నర్సన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. గురువారం అగ్ని గుండాలు, మల్లన్న స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎఫ్ డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విచ్చేసి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు యాదవ సంఘం చేసిన కృషిని అభినందించారు.అలాగే శివరాత్రి వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి భగవంతుని అనుగ్రహం ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,నర్సన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, నాయకులు, మధు సుధన్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు, నర్సింలు,పర్వతాలు,మల్లేశం, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు





**అక్షరవిజేత, పాపన్నపేట**

ఏడుపాయల శ్రీ వనదుర్గాదేవి అమ్మవారిని గురువారం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో వన దుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కుంకుమార్చన, వివిధ విశేష పూజలు ను చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను సుభాష్ రెడ్డి కి అందజేశారు.ఆలయ ఈఓ చంద్రశేఖర్ అలయమర్యాదలతో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి వెంట ఏడుపాయల మాజీ చైర్మన్ సాతెలి బాలాగౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, మండల పరిదిలోని మాజీ సర్పంచులు చావ బాపారావు,మర్రి లింగారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జనసంద్రంగా ఏడుపాయల

## బండ్లు-బోనాలు-శివసత్తులతో జనరంజకంగా హోరెత్తించిన జాతర










**అక్షరవిజేత, పాపన్నపేట**

ఏడుపాయల వన జాతరకు భక్తజనంవెల్లువెత్తింది.లక్షలాది

మందియాత్రికులు తరలివచ్చారు. చెట్లు, రాళ్లగుట్టలతో ఉండే అటవీ ప్రాంతం అంతా జనసంద్రమైంది. ఏడుపాయల జానపదుల జాతర జనరంజకంగా సాగింది. డప్పు వాయిద్యాల మోతలు, బోనాల ఊరేగింపులు ,శివసత్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలతో జాతర ప్రాంగణం హోరెత్తింది.అడుగడుగున తెలంగాణ జానపదుల సంస్కృతి ఆవిష్కృతమైంది. వనదుర్గాదేవి అమ్మవారికి భక్తజనం తీరొక్క మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతరలో ప్రధానమైన బోనాల ఉత్సవం, బండ్ల ఊరేగింపు లు ఉండడంతో గురువారం రాష్ట్రంలోని వివిధ జిల్లాలే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి లక్షలాది భక్తులు వెల్లువలా తరలివచ్చారు. ఆర్టీసి,ప్రైవేట్ బస్సులు, లారీలు, టెంపోలు, కార్లు, జీపులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాక పోకల తో ఏడుపాయలకు వచ్చే దారులన్నీ కిటకిటలాడాయి.

విశాలమైన స్థలాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ లలో వాహనాలు నిండిపోయాయి. లక్షలాది భక్తులు తరలిరావడంతో విశాలమైన ఏడుపాయల ప్రాంగణంలో ఎటు చూసిన జనసందోహం కనిపించింది. బండ్లు, బోనాల ఊరేగింపులు నిర్వహించడంతో దుర్గాదేవి ఆలయానికి వెళ్లే దారి ఉదయం నుంచి రాత్రి వరకు కిటకిటలాడింది. మహిళా భక్తులు కాలికి గజ్జెలు కట్టి ,జుట్టు విరబోసుకుని, నెత్తిపై బోనం ,ఆపై గండ దీపం పెట్టుకొని, ముఖానికి నిండా పసుపు రాసుకుని, వేప కొమ్మలను చేతబూని, మెడలో గవ్వల హారాలు ,పూల దండలు వేసుకుని, చేతిలో కొరడా పట్టుకొని, డప్పుల దరువు అనుగుణంగా గా లయబద్ధంగా నృత్యాలు చేస్తూ,భారీ ఊరేగింపులు దుర్గామాత ఆలయం వైపు సాగిపోతున్న దృశ్యాలు, పోతరాజుల నృత్యాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ సాంప్రదాయాలు పాటించడం ప్రతి ఏటా ఆనవాయితీ. భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉండటంతో వనదుర్గాదేవి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. మొక్కు బడుల్లో భాగంగా అనేక మంది భక్తులు దుర్గా దేవి అమ్మవారి కి చీర రవిక గాజులు సమర్పించి ,ఓడి బియ్యం, కొబ్బరికాయలు కొంతమంది భక్తులు తలనీలాలు,సంతానము కోసం తొట్టెళ్లను సమర్పించారు. అమ్మవారి కృప తో సంతానం కలగాలని సంతాన గుండంలో దంపతులు స్నానాలను ఆచరించి ,అమ్మవారి ఆలయంలో లో కొబ్బరి కాయలను కొట్టి,తోట్టేళ్లను కట్టారు.కొందరు భక్తులు అమ్మవారికి మేకలను,కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.

ఏడుపాయల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



# కళ్యాణం కమనీయం

◆ అంగరంగ వైభవంగా అమరేశ్వరుని కళ్యాణం.
◆ భజన కీర్తనలతో భక్తజనం జాగరణ.







అక్షర విజేత ,మహాదేవపూర్:

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అతి ప్రాచీనమైన పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ అమరేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేకువ జామునే బ్రహ్మ ముహూర్తంలో అమరేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి నాగేశ్వర శర్మ మహా రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గోదావరి నదిలో అభిషేకం చేసి కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు మహాశివరాత్రి పర్వదినం యొక్క ఈ విశిష్టతను భక్తులకు తెలియజేశారు . అంగరంగ వైభవంగా అమరేశ్వరుని కళ్యాణం కమనీయం. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆర్కెస్ట్రా భజన బృందం చే జాగరణ చేసే వారికి భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తి తన్మయంతో ఆలయ ప్రాంగణం భజన కీర్తనలతో మారుమోగింది. రాత్రి 11:45 నిమిషాలకు స్వామివారికి లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు.. అశేష

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 9మందికి రూ.16,000/- వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 16,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



అక్షర విజేత సిద్ధిపేట

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డివిజన్లో వారీగా సిద్ధిపేట,గజ్వేల్, హుస్నాబాద్,ఏసీపీలు మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 419 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సిద్ధిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్,మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మర్కూక్ మండల కేంద్రాన్ని సందర్శించిన

# బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు

**బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి గెలుపు ఖాయం**
**- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి**





అక్షర విజేత గజ్వేల్ :

సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో మెదక్,కరీంనగర్,నిజామబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు

బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వారితో పాటు కప్పర ప్రసాద్ రావు,జస్వంత్ రెడ్డి మర్కూక్ మండల కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేశారని,బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్కూక్ మండల ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు రమేష్ గుప్తా,మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి,కుంట సత్యం,సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి,పాల మహేందర్,వివిధ గ్రామాల అధ్యక్షులు,ఎర్రయ్య ,శ్రీనివాస్,స్వామి గౌడ్,నాయకులు బాలకృష్ణ,అంజిరెడ్డి,కిట్టు,రాజు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలను ఖరీదు కట్టిన లీడర్స్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి నాడు స్విమ్మింగ్ ఫూల్ లో పడి యువకుడు మృతి చెందిన ఘటనపై లీడర్లు రాజీ కుదిర్చినట్లు తెలిసింది. అల్లం వ్యాపారం చేసే యువకుడు తోబుట్టువుతో కలిసి ఈ నెల 26న బోధన్ రోడ్డులోని జూమ్ స్విమ్మింగ్ ఫూల్ లో ఈత కోసం వెళ్లి నీటమునిగి మృతి చెందిన విషయం తెల్సిందే. నిజాంకాలనీకి చెందిన 22 సంవత్సరాల యువకుడు నీటమునిగినప్పుడు అక్కడ స్విమ్మింగ్ కోచ్ లేకపోవడంతో అతన్ని కాపాడే ప్రయత్నం చేయలేకపోయారు. నీటమునిగిన యువకుడిని బయటకు తీసేందుకు 45 నిమిషాలు గడిచిన ఎవరు సహాసం చేయలేదు. రెండు నెలల క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా స్విమ్మింగ్ ఫూల్ ప్రారంభించడం అంతలోనే యువకుడి ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారు. యువకుడు చనిపోయినప్పుడు హడావుడి చేసిన రెండు పార్టీల లీడర్లు తర్వాత రాజీకుదిర్చినట్లు తెలిసింది. స్విమ్మింగ్ ఫూల్ లో మృతి చెందిన యువకుడి కుటుంబానికి 4.50 లక్షల పరిహారం ఇవ్వాలని ఒప్పందం చేసినట్లు తెలిసింది. అందుకనుగుణంగా ఈ నెల 27న 2

**-4.50 లక్షలకు రాజీ**

లక్షలు అడ్వాన్స్ గా ఇప్పించి కేసును రాజీ జరిగిన తర్వాత రెండున్నర లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సంబంధిత కేసులో స్విమ్మింగ్ ఫూల్ యజమానులపై కేసును మాఫీ కోసం పోలీసులకు కూడా పెద్ద ఎత్తున అమ్యామ్యాలు అందినట్లు ప్రచారం జరుగుతుంది. బుధవారం యువకుడి మరణంపై ఎఫ్ఐఆర్ చేశామని బాధితుల ఫిర్యాదు ప్రకారమే చర్యలు తీసుకుంటామని తెలుపడం గమనార్హం.



## నేడు ఇంటర్ వార్షిక పరీక్షలపై సన్నాహక సమావేశం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



ఇంటర్ వార్షిక పరీక్షలు 2024-25 నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారుల సన్నాహక సమావేశం శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపర్ఇంటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్ ల విధులు కేటాయించబడిన అధ్యాపకులు సమావేశానికి అందరూ సకాలంలో హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## మామిడి ఆశ్రిత పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**అక్షర విజేత గరిదేపల్లి**

గరిదేపల్లి మండల పరిధిలోని తాళ్ల మలకపురం ప్రభుత్వ పాఠశాలలో మామిడి ఆశ్రిత జన్మదిన వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసి , చాక్లెట్లు అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా మా ఫౌండేషన్ నిర్వాహకులు మామిడి సౌజన్య లక్ష్మణ్ గౌడ్ ల ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవింద్ నాయక్, వీరస్వామి, రంగయ్య, మండవ వెంకటేశ్వర్లు గౌడ్, నందిపాటి సైదులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌కే సాధ్యం

**ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన**

**- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్ష రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్:**

ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి అన్నారు.గురువారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఆంక్ష రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని,కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అని,బిజెపి మాటలకే పరిమితమైన పార్టీ అని,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయక పోవడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్,మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు, మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగిరెడ్డి,గోవర్ధన్,మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,క్రాంతి కుమార్,తిరుపతి రెడ్డి,గుర్రాల నర్సింలు,శ్యాంసుందర్,పుట్ట నర్సింలు,సత్యనారాయణ,గణేష్,సురేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శివానందలహరి




**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ లో శివరాత్రి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శివానందలహరి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని,సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, శివరాత్రి సందర్భంగా శివానందలహరి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, భాస్కర్ , లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, రచయిత, కవి, గాయకుడు,విశ్వేశ్వర రావు,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పరమేశ్వరుని గుట్టపై ఆదిదంపతుల కళ్యాణోత్సవం

**అంగ రంగ వైభవంగా పులుసుమామిడి గ్రామ సమీపంలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం**

**ఆది దంపతుల కళ్యాణోత్సవానికి హాజరైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఆది దంపతుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించడం అభినందనీయమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసు మామిడి గ్రామం సమీపంలో పరమేశ్వరుని గుట్టపై పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో ఆలయ పరిసర ప్రాంతాలను ప్రతిధ్వనించేలా నిర్వహించారు. ఆదిదంపతుల కళ్యాణోత్సవానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై అక్షింతలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పులుసుమామిడి గ్రామమే కుండా సమీప గ్రామాల ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆది దంపతుల కళ్యాణోత్సవాన్ని చూసి తరించడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ఆదిదంపతుల కల్యాణోత్సవాన్ని ఆహుతులను పరవశింపజేసే విధంగా వేద పండితులు నిర్వహించడం అభినందనీయం. కళ్యాణోత్సవ వేద మంత్రాలను ఆహుతులు అనుసరించడానికి ప్రయత్నించి సఫలీకృతమయ్యారు. పరమేశ్వరుని గుట్టపై జరిగిన ఆదిదంపతుల కళ్యాణోత్సవాన్ని భక్తులు చూసి తరించారు.







# నయనశోభితం మహాశివుని రథోత్సవం




**అక్షర విజేత, మోర్తాడ్**

మోర్తాడ్, కమ్మర్ పల్లి మండలంలోని పలు గ్రామాలలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రథోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి నామాన్ని భక్తి ప్రపత్తులతో గానం చేస్తూ రథాన్ని లాగుతుంటే మహిళలు మంగళహారతులతో నిరాజనాలు పలికారు. మండలంలోని మోర్తాడ్ శేట్పల్లి వడ్యాట్ గాండ్లపేట ధర్మోరా గ్రామాలలోని శివాలయాలలో బుధవారం రాత్రి రథోత్సవాలను నిర్వహించారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద రాత్రి రథహెూమాన్ని నిర్వహించిన వేద పండితులు స్వామివారి ఉత్సవమూర్తులను రతంపై వేయింపజేసి హారతి ఇవ్వడంతో రథోత్సవం ప్రారంభమైంది. మార్కెట్ యార్డులోని రథ మంటపం వరకు వైభవంగా సాగింది. భక్తులు నృత్యాలు చేస్తూ కదిలారు. అనంతరం అక్కడి నుండి తిరిగి ఆలయం వరకు జరిగిన రథోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వడ్యాట్ శివాలయంలో రాత్రి కళ్యాణం నిర్వహించిన అనంతరం రథోత్సవం లింగోద్భవ కార్యక్రమాలను చేపట్టగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గాండ్ల పేట శేట్ పల్లి ధర్మోరా గ్రామాలలోను రథోత్సవాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో కాషాయ పతాకాలతో అనేక రకాల పూలతో అలంకరించిన స్వామి వారి రథాలు భక్తుల శివనామస్మరణలతో సమానంగా వూగుతూ కదలడంతో భక్తుల ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. పెద్ద మొత్తంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఇదిలా వుండగా ఆయా గ్రామాలలోని శివాలయాలలో గురువారం ఉదయం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమ్మర్ పల్లి మండలం కేంద్రంలోని బ్రహ్మం గారి గుట్ట మీద అన్నదానం నిర్వహించారు ఉదయమే అభిషేకం అర్చనలు అన్నపూజలు నిర్వహించిన అనంతరం ఉదయమే అన్నదానలు ప్రారంభం చేయడంతో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రసాదం స్వీకరించి ఉపవాస దీక్షలు విరమించారు. జాతీయ రహదారిని ఆనుకుని గాండ్ల పేట శివాలయం ఉండటంతో వాహనాలు ఆపుకుని అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీలు ఆలయ కమిటీలు పాల్గొన్నాయి.



# విజయోత్సవ ర్యాలీలకు బిజెపి శ్రేణులు సిద్ధం అవ్వండి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఓటింగ్ జరుగుతున్నా పోలింగ్ కేంద్రాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి విచేస్తున్న ఉపాధ్యాయులకు, గ్రాడ్యుటర్లకు ఎమ్మెల్యే పోలింగ్ స్లిప్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు, ఉద్యోగులు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. ఓటింగ్ సరళి, పోలింగ్ శాతన్ని చూస్తే ఓటర్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే జై కొట్టినట్లు సాంకేతలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు, మోసపూరిత హామీలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు చేసిన మోసానికి మేధావి వర్గం తగిన బుద్ది చెప్పిందని నమ్ముతున్నాం అన్నారు. నిరుద్యోగుల పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన మండలిలో ప్రశ్నించే గొంతుకలు బిజెపి అని తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారని ధీమా వ్యక్తం చేసారు. మార్చ్ 3వ తేదీన జరగబోయే లెక్కింపులో బిజెపి రెండు ఎమ్మెల్సి స్థానాలలో ఘన విజయం సాధించాబోతుందని ధీమా వ్యక్తం చేసారు. బిజెపి శ్రేణులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలకు సిద్ధంగా ఉండాలని





# సమాజాన్ని జాగృతపరిచేవి కళలు

**కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా**
**ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్**



**అక్షరవిజేత,పాపన్నపేట**

సమాజాన్ని జాగృతపరిచేవి కళలని, కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా అని ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ అన్నారు.ఏడుపాయల వనదుర్గా భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాలన యంత్రాం గం ఆధ్వ ర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకా రులు భరతనాట్యం, పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు. ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు. మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదా యాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు. ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమ వుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# తీగుల్ శివపార్వతి ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో పురాతన శివ పార్వతి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.గురువారం, ఆలయంలో భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు.రాంనగర్ కు చెందిన గంద్ర నరేందర్, రాజేందర్,రాఘవేందర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో మహా అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అయ్యవారు పుల్లూరి నాగరాజు, వినయ్ మాట్లాడుతూ పురాతన ఆలయం శివపార్వతుల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యం లభిస్తుందని, తీగుల్ గ్రామంలో, ప్రత్యేకమైన మూడు ఆలయాలు ఉంటాయని అందులో భాగంగా శివపార్వతుల ఆలయం ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని దాదాపు 11వ శతాబ్దంలో ఈ గుడి నిర్మాణం జరిగినట్టు పురాణాల ద్వారా తెలుస్తుందని ఇక్కడ ప్రతి శివరాత్రి సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని, శివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం ఆలయానికి దాతలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బసప్ప, నిరంజన్, వికాస్, సాయి చరణ్ ,జస్వంత్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలాలలో 91 శాతం పోలింగ్

**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మోర్తాడ్ కమ్మరపల్లి మండలాలో 91 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కమ్మరపల్లి మండలంలో 56 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోగా 96 శాతం పట్టభద్రులు 771 ఓటు హక్కు వినియోగించుకోగా 75.5 శాతం పోలింగ్ జరిగింది. మోర్తాడ్ మండలంలో 671 మందికి 549 పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోగా 61 మంది ఉపాధ్యాయులకు గాను 60 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు మండలాల్లోను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయగ ఉపాధ్యాయ సంఘాలు ఆయా పార్టీల నాయకులు వంద మీటర్ల దూరంలో వుండి ఓటు తమకే వేయాలంటూ కోరారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

**అక్షర విజేత, మోర్తాడ్**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మినీ స్టేడియం దగ్గర పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 2580 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై అనిల్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏడుపాయల్లో వైభవంగా శకట భ్రమణోత్సవం





అక్షరవిజేత,పాపన్నపేట

శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి జాతర ఉత్సవాలు రెండవ రోజైన గురువారం శకట బ్రహ్మోత్సవం బండ్ల ఊరేగింపు అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. శకట భ్రమణోత్సవం ఎడ్ల బళ్ళ ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లక్షలాది భక్తులు తిలకించడం తో ఏడుపాయల ప్రాంగణమంతా భక్తజనంతో పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడుపాయలకు భారీ గా తరలివచ్చిన భక్త జనం మంజీరలో ని చెక్ డ్యాం,స్నానఘట్టాలు,శవరబాత్ ల వద్ద పుణ్య స్నానాలను భక్తులు ఆచరించి, భక్తిశ్రద్ధలతో వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గుమ్మటాల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి అమ్మవారికి జై జై అంటూ భక్తులు కొండలు దద్దరిల్లేలా నినదించారు. జాతర రెండవ రోజు ఇక్కడ బండ్లు తిరిగే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట బ్రమనోత్సవం ప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల



తరపున పాపన్నపేట వారి బండి తిరుగగా, వెనుక వందలాది ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి.మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి ఆర్డీఓ రమాదేవి, ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్, డిఎస్పీ రాజేప్రసన్నకుమార్,జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కృష్ణ, తహసీల్దార్ సతీష్ కుమార్,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,తదితర అధికారులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి ఏడుపాయల్లో బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యంచేస్తూ సర్వం మరచిన యువత దుర్గా దేవిని స్తుతిస్తూ, చిందులేస్తూ ,నాట్యం ,డ్యాన్స్ చేస్తున్న దృశ్యాలను లక్షలాది మంది భక్తులు చెట్లు, కొండలు, కోనలు, భవనాలు, వాహనాలు పైకి ఎక్కి పరవశించి పోయారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శివసత్తులు బండ్ల ముందు శిగాలుగుతూ నృత్యాలు చేస్తూ ,బోనాలు తీసే మహిళలు అమ్మవారికి వివిధ కళాత్మక కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. ఏడుపాయల భక్తులతో గుట్టలన్నీ నిండిపోయాయి .ఎటు చూసినా కిలోమీటర్ల మేర యాత్రికులు కనిపిస్తున్నారు. ఏడుపాయల చుట్టూ రాగాల కొండ, కోనలు, చిట్టడవి, మంజీరా నది పాయలు, మంజీర సెలయేరు వన దుర్గాదేవి అమ్మవారు ఏర్పాటు చేసుకున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తుల మనస్సులను దోచుకున్నాయి . ఆలయ ప్రాంతమంతా పూర్తి జనారణ్యంగా మారిపోయింది. మిద్దెలు, మేడలు ,బంగళాలో ఉండే, పట్టణ ,గ్రామీణ ప్రాంతం వాసులకు కు మోదుగు తంగేడు వెదురు చలవ చాపలు కుటీర సౌధాలు మారాయి .ఏ చెట్టు, గుట్ట ఏ వాహనం వంక చూసి నా చుట్టూ జన సమూహమే. ఏడుపాయల మహానగరంగా తలపించింది. బండ్ల ఊరేగింపు సమయంలో జాతర ప్రాంగణంలో ఇసుక వేస్తే రాలనంత జనం కిటకిటలాడింది.




## జాతీయ స్థాయి సినియర్ షూటింగ్ బాల్ క్రీడలకు ముదు మాల్ విద్యార్థి



అక్షర విజేత కృష్ణ

జాతీయస్థాయి సినీయర్ షూటింగ్ బాల్ క్రీడలకు కృష్ణ మండల పరిధిలోని ముదుమాల్ గ్రామంలోని చిన్న హనుమంతు మారెమ్మ దంపతుల కుమారుడు పరశురాములు ఎంపికైనట్లు ఈ నెల 28 నుండి మార్చ్ 3 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయ స్థాయికి క్రీడల్లో పరశురాములు పాల్గొంటారని . తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పీటీ, బి. గోపాలం గురువారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

## వనదుర్గామాతను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరన్

అక్షరవిజేత,పాపన్నపేట

ఏడుపాయల వనదుర్గా భవాని మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే వి సునిత లక్ష్మారెడ్డి, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ లు వేరు వేరుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉమామహేశ్వర దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం!

### పబ్బ స్వాతి మహేష్ గుప్తా, పట్లోళ్ల రమాదేవి రాజు ఆధ్వర్యంలో.!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో ఉమామహేశ్వరి దేవాలయ నిర్మాణా కర్తలు పబ్బ సరూప రాణి రమేష్ గుప్తా , పబ్బ స్వాతిమహేష్ గుప్తా, పట్లల్ల రాజు రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో కొలువైనటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో ఘనంగా జరిగాయి. అందులో భాగంగా ఈరోజు ఉదయం సక్రుత్ రుద్రాభిషేకము . అన్నాభిషేకము. అన్న పూజ. కాలభైరవ అలంకరణ. పూర్ణాహుతి. శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి కళ్యాణము. మహా పూజ. మంగళ హారతి. మంత్రపుష్పము. మహదాశీర్వచనం. అన్నదానము మొదలగు కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ, నటరాజ శర్మ ,రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ ,తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ పాత్రలా శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ ,వార్డు సభ్యులు, మండల్ నాయకులు మండల కార్యకర్తలు శివంపేట గ్రామ నాయకులు కార్యకర్తలు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొన్నారు.



# గాంధారిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ,డీఎస్పీ, తహసిల్దార్,సిఐ,ఎస్సై..

అక్షరవిజేతా,గాంధారి

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి అయితే ఇందులో మొత్తం మీదుగా 82% పోలింగ్ నమోదైనట్లు తహసిల్దార్ సతీష్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో పూర్తిగా 713 ఓట్లు ఉన్నాయని అందులో దాదాపు 592 ఓటు దారులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసిల్దార్ తెలపడం జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సందర్శించడం జరిగింది. అంతేకాకుండా ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నె ప్రభాకర్ వచ్చి పోలింగ్ శాతం ఎంతవరకు నమోదయిందో తెలుసుకోవడం అయితే ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు, సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, స్థానిక ఎస్సై ఆంజనేయులు పోలింగ్ కేంద్రం వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం



# కోటగుళ్ళలో ఘనంగా శివరాత్రి మహాజాగరణ



## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




అక్షర విజేత ,గణపురం:

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాలో భాగంగాప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత ,శివంపేట.




శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ సోషల్ మీడియా ద్వారా కానీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మీ అందరి ప్రేమ, ఆప్యాయత, ఆధార అభిమానాలు ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాను అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.!!

అక్షర విజేత ,శివంపేట.



శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటిసునీతలక్ష్మారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితోపాటు మెదక్ జిల్లా మాజీ కోషన్స్ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ నాయకులు, పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గణపేశ్వరునికి మహా అన్నపూజ

అక్షర విజేత, గణపురం:



గణపేశ్వరాలయం కోటగుళ్లలోమహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా కాకతీ యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహా అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహా అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కెసిఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేత

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం అంగడి కిష్టాపూర్ లోని పురాతన దేవాలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక గురువారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి అందజేసిన అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ మమ్మల్ని ఆప్యాయంగా పలకరించారని, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం నిర్వహించే ఉమామహేశ్వర కళ్యాణం లో పాల్గొనవలసిందిగా కెసిఆర్ కు తెలియజేయడం జరిగిందని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు రాజారావు,ఉన్నారు.

## తీగుల్ శివపార్వతి ఆలయంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో పురాతన శివ పార్వతి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.గురువారం, ఆలయంలో భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు.రాంనగర్ కు చెందిన గండ్ర నరేందర్, రాజేందర్,రాఘవేందర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో మహా అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అయ్యవారు పుల్లూరి నాగరాజు, వినయ్ మాట్లాడుతూ పురాతన ఆలయం శివపార్వతుల దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యం లభిస్తుందని, తీగుల్ గ్రామంలో, ప్రత్యేకమైన మూడు ఆలయాలు ఉంటాయని అందులో భాగంగా శివపార్వతుల ఆలయం ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని దాదాపు 11వ శతాబ్దంలో ఈ గుడి నిర్మాణం జరిగినట్టు పురాణాల ద్వారా తెలుస్తుందని ఇక్కడ ప్రతి శివరాత్రి సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని, అన్నారు. శివరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం ఆలయానికి దాతలు సహకరించాలని కోరారు.గురువారం సాయంత్రం సమయంలో ఎడ్ల పండ్ల ఊరేగింపుని నిర్వహించారు. ఎడ్లబండ్లను అంగరంగ వైభవంగా పూజించి బ్యాండ్ మేళాల మధ్య ఎడ్ల బండ్లను గల్లీ గల్లీ తింపుతూ దేవాలయం వరకు బండ్ల ఊరేగింపును ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. తీగుల్ గ్రామం భక్తులతో కిటకిటలాడింది.ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బసప్ప, నిరంజన్, వికాస్, సాయి చరణ్ ,జస్వంత్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు

– తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల ప్రభుత్వ పాఠశాల లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న తాజా మాజీ ఎంపీపీ తాండా పాండు గౌడ్ మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.వారితో పాటు ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,వంటి మామిడి మార్కెట్ కమిటీ తాజా మాజీ డెరైక్టర్ రాందాస్ గౌడ్,నాయకులు భాస్కర్ రెడ్డి,రాళ్ళబండి బాలకృష్ణ,చింతకాయల స్వామి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటు కు గురై రైతు మృతి

అక్షర విజేత,చొప్పదండి:



పాము కాటు కు గురై రైతు మృతి చెందిన ఘటన చొప్పదండి మండలంలో చోటు చేసుకుంది. చొప్పదండి మండలం లోని రాఘంపేట్, బీరం రాజయ్య పల్లె గ్రామానికీ చెందిన ఎర్రం మల్లారెడ్డి తండ్రి కేశవరెడ్డి 44 సంవత్సరాలు. ఇతను వ్యవసాయం చేస్తుండేవాడు. ఐతే రేవెల్లి శివారులో పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేయగా వెంటనే చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ఇంజక్షన్ వేపించుకొని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు అని మృతుని భార్య మంజుల (39) ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ ఐ అనుష తెలిపారు.

## కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామికి బండ్ల ఊరేగింపు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

మహాశివరాత్రి సందర్భంగా కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వారికి భక్తిశ్రద్ధలతో బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి అలంకరించి పూజ కార్యక్రమలు నిర్వహించిన తర్వాత దేవాలయం చుట్టూ బండ్ల ఊరేగింపు భక్తులు ఉత్సాహంగా సాగించారు .హర హర మహాదేవ్ నినాదంతో మారుమోగిన ఆలయ ప్రాంగణం అలంకంమైన బండ్లు రంగురంగుల పూల మాలలు శివపార్వతుల చిత్రాలతో బండ్ల ఊరేగింపు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది భక్తులు హర హర మహాదేవ్ శంభో శంకర నినాదంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

## మామడలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



అక్షరవిజేత మామడ:

మండలం లో గురువారం రోజున ఉపాధ్యాయ మరియు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు సమయానుసారంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఓట్లు 485 గాను 386 ఓట్లు పోలయ్యాయి.. మహిళలు..108 పురుషులు 278, ఉపాధ్యాయ ఓట్లు 25 కు గానూ 24 పోలయ్యాయి లో 79 శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మేడం మరియు ఏఎస్పి రాజేష్ మీనా ఐపీఎస్ సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు.

